Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators.
We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

# పురాతత్వ శాఖలో ప్రవేశించేదెలా?

www.freegurukul.org
(Values, Skill Based Education In Digital)

https://t.me/helpfulinfo



*** బీఏ పూర్తిచేశాను. వయసు 31 ఏళ్లు. పురాతత్వ శాఖ వైపు వెళ్లాలని ఉంది. నాకున్న అవకాశాలేంటి?**

***- సతీష్***

పురాతత్వ శాఖపై ఆసక్తి ఉన్నవారికి ఆర్కియాలజీ కోర్సు ఒక చక్కని మార్గం. చరిత్ర మీద ఆసక్తితోపాటు నాగరికత గురించి తెలుసుకోవాలనే కోరికా ఉంటే ఈ రంగానికి మీరు సరైనవారు కాగలరు. ఆర్కియాలజీ చదవాలనుకునే వారికి డిగ్రీలో చరిత్ర ఒక సబ్జెక్టుగా ఉండాలి. మీకు ఉంది కాబట్టి, మీరు అర్హులే.

ముంబయి యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, యూనివర్సిటీ ఆఫ్ అలహాబాద్ వంటి విశ్వవిద్యాలయాలు ఈ కోర్సును జాతీయ స్థాయిలో అందిస్తున్నాయి. ఆర్కియాలజీ చదివినవారు ఆర్కియాలజిస్టులు, రిసెర్చ్ అసిస్టెంట్లు, ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలకు నియమితమయ్యే అవకాశం ఉంది.

***- ప్రొ. బి. రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్***

***మీ ప్రశ్నలు పంపాల్సిన మెయిల్ ఐడీ: edc@eenadu.in***